రోజు రాత్రి ఆ అలవాటుకి స్వస్తిచెప్పాడు. భార్యని పట్టుకుని "ఇదెలా జరిగింది?" అని కోడు కోపంగా.

"నన్ను నిలదీస్తారెందుకు. మీ అమ్మగారిని అడగండి" అంది బింకంగా.

అమ్మనీ అడిగాడు శాంతంగానే. ఆమె ముసి ముసిగా నవ్వింది.

"ఇన్నాళ్ళకి దానిని దేముడు కరుణించాడు. మన వంశం నిలబడింది. పిచ్చిపిచ్చి ఆలోచనలు పెట్టుకోకురా బిడ్డగా" అంది ఆవిడ. ఆనందంగా. నిండుగా తిరుగుతున్న భార్యని చూసినకొద్దీ చూడబుద్ధి పుడుతోంది సోమేశానికి. వెంకటమ్మకూ అహ్లాదంగానే వుంది.

"వచ్చని సంసారం పాడుచేసుకోవద్దు" అన్నాడు ఒకసారి కామేశం.

'ఇంత చల్లని నీడ ఎందుకు వదులుకుంటాను విష్కారణంగా! నా భర్తకి వచ్చిన లోటు ఏముంది? సరిగ్గా చూడక కానీ....' అనుకుంది వెంకటమ్మ. అత్తగారూ, భర్తా చూపుతున్న ఆదరణలో తల మునకలై పోతూంది వెంకటమ్మ! ఒకొక్కరి రోగానికి ఒకొక్క రకం మందు!

---




ఆనందరావు ఈ మధ్యనే ముచ్చటపడి ఫ్రిజ్ కొనుక్కున్నాడు. అతడు బొత్తిగా మాంసాహారిగాని, అల్కాహాలికుడుగాని కాకపోవడం చేత అందులో ఏవుంచాలో తెలీక. కంటికి కనిపించిన తోటకూర కట్టలని, పాల ప్యాకెట్సుని పెట్టి బావురుమంటున్న ఫ్రిజ్ నోరుని మూయిస్తున్నాడు.

రెండు వీధుల కవతలగా అందుబాటులో వుంటున్న అతడి బావగారు బాబూరావు గారు (తెలివితేటల్లో బృహస్పతికి బాబులాటి వాడు) ఫ్రిజ్ కొన్నాడని తెల్సి, చూడటానికని వచ్చి, పరిస్థితినాకళింపు చేసుకుని. మహత్తరమైన సాయంకాలపు భోజన పథకాన్నాలోచించేడు.

ఆ మర్నాడే పదరు బాబూరావు పెద్ద మార్కెట్టుకెళ్ళి వారం పదిరోజులకి సరిపడ కూరలు తెచ్చి. అవి పాడై పోకుండా బావమరిది ఫ్రిజ్‌లో భద్రపరిచాడు. అక్కడనించి ప్రతి సాయంత్రం ఫ్రిజ్‌లో నుంచి కూరలని "డ్రా" చెయ్యటానికని భార్యా సమేతంగా వారింటికెళ్ళటం. కబుర్లు చెబుతూనే ఆ కూరని భార్యచేత అక్కడే తిరగమూతలో పడేయించడం. అటు పిమ్మట వండిన కూర అసహ్యంగా ఏం తీసుకుపోతామన్చెప్పి అక్కడే ఎంగిలి పడిపోవటం!

కొద్దిరోజుల అనంతరం, ఆనందరావు ముచ్చటపడి కొనుక్కున్న ఫ్రిజ్‌ని ప్రక్క వీధిలో వుంటున్న తన బావమరిది అయినటువంటి కేశవమూర్తికి వాయిదా పద్ధతిలో ఇచ్చేసి. తనూ వారంరోజులకి సరిపడ కూరలని ఒక్కసారే కొనటం ప్రారంభించేడట!

—శంకరమంచి పార్థసారథి

---


# వనిత

స్త్రీ జన మాసపత్రిక

సెప్టెంబర్ ('84) సంచికలో

**వంటల పోటీ-2 లో**
గెలుపొందిన వంటలతో మరో పోటీ

**విజయనగరం జిల్లా విశేషాలు**
ఇది మన రాష్ట్రం శీర్షికలో

**మంగళగిరి**
'మనదేవాలయాలు' శీర్షికలో

**'ఇవీ మా సమస్యలు'**
పురుషులకు కొత్త శీర్షిక ప్రారంభం

**ఒలింపిక్స్‌లో మన వనితలు**
'క్రీడారంగం'లో ముఖపత్ర వ్యాసం

ఇంకా
మిమ్మల్ని అలరిస్తున్న నవలనవల–'స్వయంసిద్ధ' (అరెకపూడి కౌసల్యాదేవి), గాయత్రి (పెదపూడి రాజ్యలక్ష్మీదేవి), 'స్వయంవరం' (ఎమ్. భానుప్రియ), రెండు కథలు: సంధ్యారాగం, రెండు (నాల్గు) వారాలు, పదహారేళ్ళ వయసులో, వర్ణచిత్రంలో అర్జున్ అవార్డు గ్రహీత శకుంతల, ముగ్గులు, బామ్మగారిపేజీ, మాటల కొలువు, యూరోప్ పర్యటన విశేషాలతో పాటుగా మీరు మెచ్చే, మీకు నచ్చే మరిన్ని శీర్షికలతో వెలువడింది.

విడిప్రతి: రూ. 2-50 సం॥ర చందా: రూ. 30-00

వివరాలకు: విజయ బుక్ హౌస్, చందమామ బిల్డింగ్స్, వడపళని, మద్రాసు-600 026